RNI NO : APTEL/2022/82921

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

శనివారం 23 మే 2026 | ఎడిటర్ : ఈథ సుజాత | సంపుటి : 12 | సంచిక : 277 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



## మేడ్చల్ డిప్యూటీ కలెక్టర్ నివాసాల్లో

# ఏసీబీ సోదాలు

- వందల కోట్ల ఆస్తులు గుర్తింపు!
- వంశీమోహన్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసిన ఏసీబీ
- వంశీమోహన్ బంధువులు, సన్నిహితుల కార్యాలయాల్లో సోదాలు
- శేరిలింగంపల్లి, ఇతర ప్రాంతాల్లో ఆర్డీవోగా పనిచేసిన వంశీ మోహన్

హైదరాబాద్

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రభుత్వ అధికారులపై ఏసీబీ వేట కొనసాగుతుంది. మొన్న జలమండలి జీఎం అనంతలక్ష్మీ కుమార్ ఏసీబీకి చిక్కగా, తాజాగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిప్యూటీ కలెక్టర్ వంశీ మోహన్ ఆదాయానికి మించిన ఆస్తులకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. సుమారు రూ.100 కోట్లకుపైగా ఆస్తులు పోగుచేసిన ట్లుగా ఆరోపణలున్నాయి. ఏసీబీ అధికారులు వనస్థలిపురంలోని వంశీమోహన్ నివాసంతో పాటు గుంటూరులోని బంధువుల - మిగతా3లో

# కుర్చీ టెన్షన్



- తెలుగు రాష్ట్రాల్లో మంత్రి వర్గ విస్తరణ
- సెంట్రల్ టు స్టేట్ వరకు పొలిటికల్ ఇంట్రెస్టింగ్‌గా మారాయి
- తెలంగాణ క్యాబినెట్ విస్తరణపై ఎప్పటికప్పుడు కొత్త అప్ డేట్ వస్తూనే ఉంది
- చివరకు ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ముహూర్తం ఫిక్స్..
- జూన్ ఫస్ట్ వీక్‌లో క్యాబినెట్ షఫ్లింగ్, ఎక్స్‌ప్యాన్షన్ ఉంటుందని బలమైన టాక్
- ఇటు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నేతలకు.. కేంద్రంలో పవర్‌లో ఉన్న బీజేపీ నేతలకు కుర్చీ టెన్షన్ పట్టుకుందట.
- ఇక 23న తెలంగాణ మంత్రివర్గ సమావేశం ఉన్న నేపథ్యంలో ఇదే వారికి చివరి సమావేశం అవుతుందనే టాక్

హైదరాబాద్

మంత్రి వర్గ విస్తరణ, ప్రక్షాళన..ఈ ఊహాగానాలు.. సెంట్రల్ టు స్టేట్ వరకు పొలిటికల్ ఇంట్రెస్టింగ్‌గా మారాయి. తెలంగాణ క్యాబినెట్ విస్తరణపై ఎప్పటికప్పుడు కొత్త అప్ డేట్ వస్తూనే ఉంది. చివరకు ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ముహూర్తం ఫిక్స్ చేశారని..జూన్ ఫస్ట్ వీక్‌లో క్యాబినెట్ షఫ్లింగ్, ఎక్స్‌ప్యాన్షన్ ఉంటుందని బలమైన టాక్ వినిపిస్తోంది. సేమ్ టైమ్ అటు సెంట్రల్ క్యాబినెట్ షఫ్లింగ్ కూడా పక్కా అంటున్నారు. దీంతో ఇటు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నేతలకు.. కేంద్రంలో పవర్‌లో ఉన్న బీజేపీ నేతలకు కుర్చీ టెన్షన్ పట్టుకుందట. రెండు పార్టీలలో ఇదే అంశంపై చర్చ జరుగుతోంది. ఇంతలోనే గురువారం కేంద్ర క్యాబినెట్ భేటీ జరిగింది. ఇక 23న తెలంగాణ మంత్రివర్గ సమావేశం ఉన్న నేపథ్యంలో ఇదే వారికి చివరి సమావేశం అవుతుందనే టాక్ వినిపిస్తోంది. కేంద్ర క్యాబినెట్‌లో ఊస్టింగ్ ఎవరికి? కొత్తగా ఛాన్స్ దక్కెదెవరికి? తెలంగాణ క్యాబినెట్ ప్రక్షాళనలో పదవి పోయేదెవరిది? అమాత్య యోగం ఎవరిని వరించబోతోందనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది.తెలంగాణ మంత్రివర్గ ప్రక్షాళనలో భాగంగా పలువురు మంత్రులకు ఉద్వాసన తప్పదనే టాక్ ఎప్పటినుంచో వినిపిస్తోంది. - మిగతా3లో

## భారత్, సైప్రస్ సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి

- కొత్త వేగాన్ని అందించడానికి రెడీ: మోదీ
- ఉగ్రవాదం కట్టడికి జాయింట్ వర్కింగ్ గ్రూప్
- ఇది భవిష్యత్ దృష్టితో కూడుకున్న అనుబంధం
- భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం- భారత్‌కు మద్దతు



### రేవంత్ రెడ్డికి భూ దోపిడీ మీద ఉన్న శ్రద్ధ..

## భూమిని నమ్ముకున్న రైతుల మీద లేదు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మొన్నటికి మొన్న రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి భూ హారతి ద్వారా కేసముద్రంలో అసైన్డ్ పట్టాలు ఆక్రమించారు
- ధాన్యం కొనుగోళ్లు చేపట్టక రైతులు పిట్టల్లా రాలిపోతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదు
- సీఎం ధాన్యం కొనుగోళ్లపై చేపట్టిన సమీక్ష తీవ్ర నిరాశకు గురి చేసింది
- డబ్బు సంచుల మీద ఉన్న శ్రద్ధ ధాన్యం సంచుల సేకరణలో లేదు



హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వానికి భూముల దోపడీ మీద ఉన్న శ్రద్ధ దేశానికి అన్నంపెట్టే రైతులపై లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. మొన్నటికి మొన్న రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి భూ హారతి ద్వారా కేసముద్రంలో అసైన్డ్ పట్టాలు ఆక్రమించాడని ఆరోపించారు. శంషాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచరులు 90 ఎకరాల సీలింగ్ భూమిని తహసీల్దార్, కలెక్టర్ స్థాయిలో ఉత్తర్వులు ఇచ్చి వేల కోట్ల భూమిని దోపిడీ ఎలా చేశారో ఏసీబీ దాడిలో దొరికారు. అయినా కూడా - మిగతా3లో



## హెచ్ఎండీఏ పరిధిలోని భూములకు ఈ-వేలం

- ఎకరా కనీస ధర రూ.99 కోట్లు
- 8.24 ఎకరాలకు ఆన్‌లైన్ వేలం షురూ
- ఒక్క పార్సిల్ ద్వారానే రూ.వెయ్యి కోట్లు రాబట్టాలని చూస్తున్న ప్రభుత్వం
- ఇతర ప్రాంతాల్లోనూ అమ్మకానికి సిద్ధం
- నోటిఫికేషన్ జారీ చేసిన హెచ్ఎండీఏ

హైదరాబాద్

మహానగర పరిధిలోని విలువైన భూములను ఆన్‌లైన్‌లో వేలం వేసేందుకు మరోసారి హెచ్ఎండీఏ గురువారం ప్రకటనను జారీ చేసింది. పలు ప్రాంతాల్లో మిగిలిన ప్లాట్లు కొన్ని భూపార్సిళ్లను ఆన్‌లైన్ వేలంలో విక్రయించనున్నట్లు తెలిపింది. ఇందులో భాగంగా షేక్‌పేట్ - మిగతా3లో

# 47 నాటౌట్!

- తెలుగురాష్ట్రాల్లో భానుడి ఉగ్రరూపం..
- ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్.. ఆ టైంలో బయటకొస్తే..
- గత రెండ్రోజులుగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు సూర్యుడు చుక్కలు చూపిస్తున్నారు
- ఉదయం 8 అయిందంటే చాలూ భానుడి భగభగలతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు
- కొన్ని జిల్లాల్లో అయితే ఏకంగా మునుపెన్నడూ లేని విధంగా 47 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.
- ఎండల పట్ల జనాలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.



హైదరాబాద్

తెలుగురాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 8 అయితే చాలూ భానుడు అగ్నిగోళంగా మారిపోతున్నాయి. దీంతో ప్రజలు అడుగుబయటపెట్టాలంటేనే భయపడిపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 43 నుంచి 47 డిగ్రీల వరకు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అత్యధికంగా భద్రాచలంలో దాదాపు 47 డిగ్రీలు వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అయితే రాబోయే ఒకటి రెండ్రోజు పాటు పరిస్థితి ఇలానే ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ఆ తర్వాత రుతుపవనాల రాకతో తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం చల్లబడే అవకాశం - మిగతా3లో

## నీట్ లీక్‌పై 'ప్రధాన మంత్రి', 'మంత్రి ప్రధాన్' జవాబుదారీగా ఉండాలి

- ఎన్టీఏ ఒక నేషనల్ డ్రామా ఏజెన్సీగా మారిందని కాంగ్రెస్ విమర్శ
- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన పరీక్షల్లో జరిగిన విస్తృత అవకతవకలకు సంబంధించిన సాక్ష్యాలను కేంద్ర ప్రభుత్వం, ఇతర వ్యవస్థలు అణచివేయడానికి ప్రయత్నిస్తున్నాయి
- నీట్ నిర్వహించే పరీక్షల్లో విచ్చలవిడిగా జరుగుతున్న అవకతవకలు, మోసాలను దాచిపెట్టేందుకు పేపర్ లీక్ మాఫియాతో కుమ్మక్కవుతున్నాయి.
- సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్





## 'స్మార్ట్ బోర్డర్' ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

- బంగ్లా, పాక్ సరిహద్దులు ఇక సేఫ్?!
- వచ్చే ఏడాదిలో 'స్మార్ట్ బోర్డర్' ప్రాజెక్టును ప్రారంభించనున్న కేంద్రం
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెల్లడి
- బీఎస్ఎఫ్ ఏర్పడిన 60వ సంవత్సరంలో మేము ఈ స్మార్ట్ బోర్డర్ ప్రాజెక్టును ప్రారంభించనున్నాం
- పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దులను అభేద్యంగా మారుస్తామని బీఎస్ఎఫ్ దళాలకు నేను హామీ ఇస్తున్నాను

# భారత్, సైప్రస్ సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి



భారత్, సైప్రస్‌లు తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచుకున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెల్లడించారు. భారత్, సైప్రస్ అనుబంధం కాలపరీక్షలో పదేపదే నిలుస్తూ వచ్చిందని ఆయన తెలిపారు. ఇప్పుడు భారత్–సైప్రస్ వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పాటుతో ఇరుదేశాల సంబంధాలకు కొత్త ఆశయాలు, కొత్త వేగాన్ని అందించడానికి సిద్ధమయ్యామని చెప్పారు. మే 20 నుంచి భారత పర్యటనలో ఉన్న సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్, శుక్రవారం దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఈ ద్వైపాక్షిక సమావేశం అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో భారత ప్రధాని ప్రసంగించారు. గత దశాబ్ద కాలంలో భారత్‌లోకి సైప్రస్ పెట్టుబడులు దాదాపు రెట్టింపు అయ్యాయని, ఇది ఇరుదేశాల మధ్య పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమని నరేంద్ర మోదీ తెలిపారు. ఇటీవలె భారత్–యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అనేది రాబోయే రోజుల్లో భారత్ – సైప్రస్‌లకు కొత్త అవకాశాలను సృష్టిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దీని ఊతంతో రాబోయే ఐదేళ్లలో పెట్టుబడులను రెట్టింపు చేయాలనే లక్ష్యాన్ని ఇరుదేశాలు పెట్టుకున్నాయని చెప్పారు.

**ఈ విభాగాల్లో ఎంఓయూలు**

భారత్, సైప్రస్‌లు డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఫిన్‌టెక్ నిర్వాహక వ్యవస్థలు, రీసెర్చ్ హబ్‌లు వంటి విభాగాలతో ముడిపడిన పలు అవగాహనా ఒప్పందాల(ఎంఓయూ)పై సంతకాలు చేశాయని ప్రధాని వెల్లడించారు. సంస్థాగత సహకారాలు, విద్యార్థి మార్పిడి కార్యక్రమాలు, ఉమ్మడి శాస్త్రీయ పరిశోధనలను ప్రోత్సహించడంపైనా ఎంఓయూలు కుదిరాయన్నారు. ఇరుదేశాల మధ్య చట్టబద్ధమైన వలసలను ప్రోత్సహించే, అక్రమ వలసలను అరికట్టే ఒప్పందం ఖరారుకు దృఢమైన ఏకాభిప్రాయాన్ని సాధించడంపైనా ఫోకస్ పెట్టాలని నిర్ణయించినట్లు మోదీ తెలిపారు. భారత్– సైప్రస్ మధ్య రాకపోకలు సాగించే వృత్తి నిపుణుల హక్కుల పరిరక్షణకు త్వరలోనే ఒక సామాజిక భద్రతా ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని నిర్ణయించామన్నారు.

**ఉగ్రవాదం కట్టడికి జాయింట్ వర్కింగ్ గ్రూప్**

"ఉగ్రవాదం కట్టడి కోసం ఒక జాయింట్ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేసే అంశంపై భారత్– సైప్రస్ మధ్య ఎంఓయూ కుదిరింది. తీవ్రవాద భావజాలం, సరిహద్దు ముప్పులను ఎదుర్కోవడానికి ఈ జాయింట్ వర్కింగ్ గ్రూప్ పనిచేస్తుంది. సైబర్ భద్రత, సముద్ర భద్రత, ఉగ్రవాద నిరోధక నెట్‌వర్క్‌ల బలోపేతం, లక్షిత రక్షణ విస్తరణలలోనూ ఇరుదేశాలు కలిసి పనిచేస్తాయి. భారత్, సైప్రస్‌ల మధ్య స్నేహం బలమైనది. ఇది భవిష్యత్ దృష్టితో కూడుకున్నది. ప్రజాస్వామ్యం, చట్టబద్ధమైన పాలన వంటి విలువలకు కట్టుబడి ఉండాలనే ఉమ్మడి నిబద్ధతపై మా భాగస్వామ్యం ఆధారపడి ఉంది. మేం అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను ప్రగాఢంగా గౌరవిస్తాం. ఈ సూత్రాలను పరిరక్షించడానికి భారతదేశం కట్టుబడి ఉంది" అని ప్రధాని మోదీ తెలిపారు.

**భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం– భారత్‌కు మద్దతు : సైప్రస్**

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్ చేస్తున్న ప్రయత్నాలకు తమ మద్దతు ఉంటుందని సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ప్రకటించారు. నేటి ప్రపంచ వాస్తవికతలను ప్రతిబింబించేలా భద్రతా మండలి నిర్మాణంలో మార్పులు జరగాలన్నారు. ప్రపంచ వ్యవహారాల్లో పెరుగుతున్న భారత్ పాత్రకు కూడా తమ మద్దతు ఉంటుందని ఆయన తేల్చి చెప్పారు. సైప్రస్‌ను తిరిగి ఏకీకృతం చేసే ప్రయత్నాలకు భారత్ అందిస్తున్న దీర్ఘకాలిక మద్దతును తాము ఎంతగానో గౌరవిస్తామన్నారు. సైప్రస్ గణతంత్ర రాజ్య స్వాతంత్ర్యం, సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతకు స్థిరమైన మద్దతును అందిస్తున్న భారత్‌కు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ధన్యవాదాలు తెలియజేశారు.

**ప్రధాని మోదీ సైప్రస్ పర్యటనతో అద్భుత వేగం**


"గత ఏడాది మోదీ సైప్రస్ పర్యటనతో ఇరుదేశాల భాగస్వామ్యం అద్భుతమైన వేగంతో, దృఢ నిశ్చయంతో ముందుకు సాగింది. ఈ భాగస్వామ్యం ఇప్పటికే భద్రత, రక్షణ, సాంకేతికత, ఆవిష్కరణలు, సముద్ర సహకారం, విద్య, ఆర్థిక అనుసంధానం వంటి కీలక రంగాల్లో స్పష్టమైన ఫలితాలను ఇస్తోంది. మౌలిక సదుపాయాలు, నౌకా రవాణా, ఆర్థిక సహకారం వంటి కీలక రంగాల్లో సహకారం కోసం నేటి సమావేశంలో ఒక జాయింట్ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేశాం" అని సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ వెల్లడించారు.

# 'స్మార్ట్ బోర్డర్' ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్



పాకిస్థాన్, బంగ్లాదేశ్‌తో ఉన్న 6,000 కిలోమీటర్ల సరిహద్దును పటిష్టంగా మార్చడానికి కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఆ ప్రాంతాల జనాభా స్వరూపాన్ని మార్చే కుట్రలకు చెక్? పెట్టే విధంగా వచ్చే ఏడాదిలో 'స్మార్ట్ బోర్డర్' ప్రాజెక్టును ప్రారంభించనుంది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం ఈ విషయాన్ని వెల్లడించారు. దిల్లీలో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్) నిర్వహించిన వార్షిక రుస్తమ్జీ మెమోరియల్ సమావేశానికి హాజరయ్యారు. సరిహద్దు చొరబాట్లపై జీరో టాలరెన్స్ విధానాన్ని ప్రకటిస్తూ, ప్రతి అక్రమ వలసదారుడిని వెనక్కి పంపడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది. "బీఎస్ఎఫ్ ఏర్పడిన 60వ సంవత్సరంలో మేము ఈ స్మార్ట్ బోర్డర్ ప్రాజెక్టును ప్రారంభించనున్నాం. పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దులను అభేద్యంగా మారుస్తామని బీఎస్ఎఫ్ దళాలకు నేను హామీ ఇస్తున్నాను. వచ్చే ఏడాదిలోగా పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దుల వెంబడి 'బలమైన భద్రతా గ్రిడ్'ను ఏర్పాటు చేయాలని మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. స్మార్ట్ సరిహద్దుకు సాంకేతికత, డ్రోన్లు, రాడార్లు, స్మార్ట్ కెమెరాలు సహాయపడతాయి. ఒక సమస్యను నియంత్రించడం భద్రత కాదు. దానిని మూలాల నుంచి నిర్మూలించడమే నిజమైన విధానం. బీఎస్ఎఫ్ ఇప్పుడు చొరబాటుకు వ్యతిరేకంగా అదే దృఢ సంకల్పంతో ముందుకు సాగాలి." దేశంలోకి చొరబడిన ప్రతి ఒక్కరినీ గుర్తించి, వారిని భారతదేశం వెలుపలికి పంపిస్తామని అమిత్ షా మరోసారి స్పష్టం చేశారు. చొరబాటు, పశువుల అక్రమ రవాణా మార్గాలను గుర్తించి, వాటిని అరికట్టేందుకు రాష్ట్ర పోలీసులు, జిల్లా కలెక్టర్లు, గ్రామ అధికారులతో నేరుగా సమన్వయం చేసుకుంటూ తమ నిఘా వ్యవస్థను విస్తరించాలని బీఎస్ఎఫ్‌ను కోరారు. బంగాల్, అసోం, త్రిపుర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుంటే ఈ భద్రతా వ్యవస్థను సులభతరం చేసుకోవచ్చని అన్నారు. ఈ మేరకు మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో హోం మంత్రిత్వ శాఖ త్వరలో సమావేశం కానుందని వివరించారు. గతంలో ప్రకటించిన ఉన్నత స్థాయి జనాభా మిషన్‌ను కేంద్ర ప్రభుత్వం త్వరలో ప్రకటిస్తుందని తెలిపారు. "ఎలాంటి ఆంక్షలు లేకుండా ఏళ్ల తరబడి కొనసాగుతున్న చొరబాట్లను అడ్డుకోవడానికి ఇప్పుడు సమయం ఆసన్నమైంది. నక్సల్ రహిత ఉద్యమాన్ని చేపట్టవద్దని చాలా మంది రిటైర్డ్? పోలీసు అధికారులు నాతో చెప్పారు. ప్రధానమంత్రితో కూడా ఇదే విషయాన్ని చెప్పారు. కానీ భారత ప్రభుత్వం తన నిర్ణయంపై దృఢంగా నిలిచింది. ఐదు దశాబ్దాల నాటి సమస్య ఇప్పుడు ముగింపు దశకు చేరుకుంది. భారతదేశం ఇప్పుడు నక్సల్ రహిత దేశంగా మారింది. ఇప్పుడు చొరబాట్లను ఎదుర్కోవడంలో దీూఖీ కూడా అదే సంకల్పంతో ముందుకు సాగాలి. ప్రధానమంత్రి 'హై పవర్ డెమోగ్రఫీ మిషన్'ను ప్రారంభించారు. దీనికి సంబంధించిన వివరాలు మరికొన్ని రోజుల్లో ప్రకటిస్తాం. ఈ పథకం ద్వారా గుర్తించిన కీలక ప్రదేశాలు దీూఖీ, సరిహద్దు భద్రతా దళ సిబ్బందికి అందుబాటులోకి వస్తాయి." "బీఎస్ఎఫ్ ఏర్పడిన నాటి నుంచి యావత్ దేశానికి సంపూర్ణ భద్రతను కల్పిస్తూ, దేశాన్ని ఆందోళన రహితంగా మార్చింది. 1965లో కేవలం 25 బెటాలియన్లతో ప్రారంభమైన బీఎస్?ఎఫ్?, ఇప్పుడు 27 లక్షల మంది సిబ్బందితో బలమైన దళంగా ఎదిగింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద సరిహద్దు రక్షక దళంగా అవతరించడం ఎంతో గర్వకారణం. దేశంలోని అత్యంత కష్టతరమైన, సున్నితమైన రెండు సరిహద్దులను కాపాడుతూ బీఎస్ఎఫ్ ఎన్నడూ వెనుకాడలేదు. ఎలాంటి సవాళ్లు ఎదురైనా చివరకు శత్రువు ఓటమిని చవిచూశాడు. మీరు ఎప్పుడూ భారతదేశాన్ని తలవంచనివ్వలేదు. జాతీయ భద్రత అనే ఈ బృహత్ నిర్మాణం మీ అకుంఠిత ధైర్యం, వీరత్వం, అత్యున్నత త్యాగాలపైనే దృఢంగా నిలబడి ఉంది." అని బీఎస్?ఎఫ్?ను అమిత్ షా కొనియాడారు.

# నీట్ లీక్‌పై 'ప్రధాన మంత్రి', 'మంత్రి ప్రధాన్' జవాబుదారీగా ఉండాలి



నీట్ పరీక్ష పేపర్ లీక్ కాలేదని ఎన్టీఏ ఉన్నతాధికారులు చేసిన వాదనల నేపథ్యంలో కేంద్రంపై కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ అంశాన్ని కప్పిపుచ్చడానికి 'ప్రధాన మంత్రి', 'మంత్రి ప్రధాన్' ప్రయత్నిస్తున్నారని, ఇందుకు వీరిద్దరిని జవాబుదారీగా ఉండాలని డిమాండ్ చేసింది. ఎన్టీఏ ఒక నేషనల్ ట్రామా ఏజెన్సీగా మారిందని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్ అన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన పరీక్షల్లో జరిగిన విస్తృత అవకతవకలకు సంబంధించిన సాక్ష్యాలను కేంద్ర ప్రభుత్వం, ఇతర వ్యవస్థలు అణచివేయడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. నిజాన్ని దాచిపెట్టేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం పేపర్ లీక్ మాఫియాతో కుమ్మక్కైందని విమర్శించారు. నీట్–యూజీ 2026 పేపర్ పూర్తిగా లీక్ కాలేదని, పరీక్షకు ముందు కేవలం కొన్ని ప్రశ్నలు మాత్రమే బయటకు వచ్చాయని చీూా డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి చెప్పిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు.

"2018లో చీూా ఏర్పడిన నాటి నుంచి మోదీ ప్రభుత్వం, ఇతర అనుబంధ సంస్థలు, నీట్ నిర్వహించే పరీక్షల్లో విచ్చలవిడిగా జరుగుతున్న అవకతవకలు, మోసాలను దాచిపెట్టేందుకు పేపర్ లీక్ మాఫియాతో కుమ్మక్కవుతున్నాయి. గురువారం పార్లమెంటరీ కమిటీకి చీూా డైరెక్టర్ జనరల్ నీట్–యూజీ 2026 పరీక్ష లీక్ కాలేదని చెప్పినట్లు మీడియా నివేదికల ద్వారా మేము తెలుసుకున్నాము. ఇది నిజమైతే, ఇది అవమానకరమైనది. ఎందుకంటే అసలు పరీక్షలో వచ్చిన డజన్ల కొద్దీ ప్రశ్నలతో కూడిన 'గెస్ పేపర్' విద్యార్థుల మధ్య ప్రచారంలో ఉందని స్పష్టంగా తెలుస్తోంది. పరీక్ష తేదీకి చాలా ముందే ఇది జరిగింది. అది లీకే కాకపోతే ఇంకేమిటి మోదీ ప్రభుత్వం ఇప్పుడెందుకు దాన్ని మార్చడానికి ప్రయత్నిస్తోంది మన దేశంలోని లక్షలాది మంది ఆశావహ యువతకు, ఎన్టీఏ ఒక నేషనల్ ట్రామా ఏజెన్సీగా మారింది. సీబీఎస్ఈ, ఎన్సీఈఆర్టీ ఇలా విద్యా మంత్రిత్వ శాఖలోని ఇతర సంస్థలు (కేంద్ర విశ్వవిద్యాలయాలతో సహా) ఏమాత్రం మెరుగ్గా లేవు. వృత్తిపరమైన నైపుణ్యానికి విలువ లేకుండా, సైద్ధాంతిక అనుబంధానికి అధిక ప్రాధాన్యమిచ్చే వ్యక్తి విద్యాశాఖ మంత్రిగా ఉన్నారు. ఈ ఘోర విషాదానికి దానిని కప్పిపుచ్చడానికి జరుగుతున్న ప్రయత్నాలకు ప్రధాన్ మంత్రి, మంత్రి ప్రధాన్ ఇద్దరూ జవాబుదారీగా ఉండాలి. మోదీ ప్రభుత్వం గతంలో నీట్–యూజీ 2024లో వెలుగులోకి వచ్చిన అవకతవకలను కప్పిపుచ్చడానికి ప్రయత్నించింది. అప్పుడే నిజాన్ని ఎదుర్కొని చర్యలు తీసుకుని ఉంటే నీట్ 2026 విషాదాన్ని నివారించి ఉండవచ్చు. 2024లో వెలుగులోకి వచ్చిన రాజస్థాన్‌లోని సికార్ వంటి మోసాల కేంద్రాలనే 2026 కుంభకోణంలో కూడా ఇరికించారు." "

అంతకుముందు నీట్–యూజీ ప్రశ్నాపత్రం తమ వ్యవస్థ ద్వారా లీక్ కాలేదని జాతీయ పరీక్షల సంస్థ (ఎన్టీఏ) డైరెక్టర్ జనరల్ (డీజీ) అభిషేక్ సింగ్ వెల్లడించారు. అంతేగాకుండా పేపర్ లీక్‌కాలేదని, కొన్ని ప్రశ్నలు మాత్రమే బయటికొచ్చాయని తెలిపారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, గురువారం పార్లమెంటరీ స్థాయీ సంఘం ఎదుట హాజరైన ఎన్టీఏ అధికారులు ఈ మేరకు చెప్పారు. పరీక్షల వ్యవస్థను బలోపేతం చేసేందుకు చేపట్టిన చర్యలపై అధికారులను పలువురు ఎంపీలు ఈ సందర్భంగా ప్రశ్నించారు. పేపర్ లీక్‌పై వారు ప్రశ్నించగా, తమ వ్యవస్థ ద్వారా కాలేదని సింగ్ వివరణ ఇచ్చారు. అలాంటప్పుడు ఎలా లీకైందని మళ్లీ నిలదీశారు. దీనిపై సీబీఐ దర్యాప్తు జరుపుతోందని ఆయన బదులిచ్చారు. దర్యాప్తు నివేదికను తమ ముందుంచాలని కొందరు ప్రతిపక్ష ఎంపీలు డిమాండు చేయగా, సీబీఐ స్వతంత్ర సంస్థ అని, దాని పనిని అడ్డుకోవద్దని స్థాయీ సంఘంలోని బీజేపీ ఎంపీలు సూచించారు. భవిష్యత్ పరీక్షల నిర్వహణలో జాగ్రత్తల గురించి, ఎన్టీఏలో సిబ్బంది కొరతపై స్థాయీసంఘం ప్రశ్నలు సంధించింది. సమావేశానంతరం కమిటీ ఛైర్‌పర్సన్ దిగ్విజయ్ సింగ్ మాట్లాడుతూ, కమిటీ చర్చించిన విషయాలను వెల్లడించలేమని చెప్పారు.

## గ్రామంలోని త్రాగునీటి సమస్యలపై



నిరసన వ్యక్తం చేసిన నందిగామ నియోజకవర్గ ఇన్చార్జ్ మంద వజ్రయ్య

నందిగామ నియోజకవర్గం పరిధిలోని స్థానిక మండల కేంద్రమైన కంచికచర్లలో తాగునీటి సమస్యపై కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి వజ్రయ్య మాట్లాడుతూ.. గ్రామం అభివృద్ధి చెందుతున్నప్పటికీ తాగునీటి సమస్య మాత్రం ఇంకా అలాగే కొనసాగుతుండటం బాధాకరమన్నారు. పలుమార్లు జిల్లా అధికారులకు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదులు చేసినా కూడా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే చర్యలు తీసుకోకపోతే ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొఠారి రవిబాబు మాట్లాడుతూ 20 ఏళ్లుగా మంచినీటి పైపులైన్ల ఏర్పాటు జరగలేదని విమర్శించారు. గ్రామంలో కోతుల బెడద ఎక్కువై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రహదారులపై ఆవులు గుంపులు గుంపులుగా రాత్రి పగలు తేడా లేకుండా సంచారం చేయుచున్న కారణంగా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటిని బందెల దొడ్డికి తరలించాలని కోరారు. అలాగే నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనదారులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే అవకాశం మెండుగా ఉందని పోలీసు వారిని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సూదుల పూర్ణచంద్రరావు,నారి శెట్టి శ్రీనివాసరావు, కార్యకర్తలు మొదలగువారు పాల్గొన్నారు.

## వరుసగా ద్విచక్ర వాహనాల దొంగతనానికి పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు







రెండు ద్విచక్ర వాహనాలు మరియు ఒక సెల్ ఫోన్ స్వాధీనం ఎస్సై కథలాపూర్

కథలాపూర్ మండలంలోని పోసానిపేట గ్రామంలో ఈనెల 19వ తేదీన అర్ధరాత్రి సమయంలో చిలుక నాగభూషణం అనునతని యొక్క హోండా షైన్ ద్విచక్ర వాహనం మరియు అదే గ్రామానికి చెందినటువంటి భాస్కర్ రెడ్డి యొక్క సెల్ ఫోన్ ని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా శుక్రవారం రోజున మధ్యాహ్నం మూడు గంటలకు నమ్మదగిన సమాచారం మేరకు ఒక వ్యక్తి అనుమానాస్పదంగా ఉండగా అతనిని ఆపి విచారించగా ఆట్టి వ్యక్తి పేరు వైద్యనాథ్ విష్ణు సోనావానే పర్భని జిల్లా మహారాష్ట్ర వ్యక్తి అని తెలిపి తాను గత మూడు రోజుల క్రితం పోసానిపేట గ్రామానికి చెందిన ఒక హోండా షైన్ బైక్ ను మరియు ఒక సెల్ ఫోను దొంగలించినానని అదే రోజు ఇక్కడే ఉంటే తనని పట్టుకుంటారేమోనని సిరిసిల్ల లోని వేములవాడలో తిరిగి శుక్రవారం రోజున కమ్మర్పల్లి మీదుగా నిజామాబాద్ వెళ్దామని ఉదయం వేములవాడ నుండి బయలుదేరి శుక్రవారం రోజున మధ్యాహ్నం మూడు గంటల వరకు కథలాపూర్ చేరుకోగా కథలాపూర్ పోలీసు వారు తనను దొంగిలించిన బైక్ తో సహా ఒక మొబైల్ ఫోన్తో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందని తాను చేసిన నేరాన్ని ఒప్పుకోగా ఆ వ్యక్తిని మరియు అతని వద్ద ఉన్నటువంటి మొబైల్ ఫోను మరియు బైక్ ని స్వాధీనం చేసుకొని తదుపరి విచారించగా ఆ వ్యక్తి తన మీద గతంలో కామారెడ్డి మరియు భీంగళ్ లో మోటర్ సైకిల్ దొంగతనం కింద రెండు కేసులు నమోదయి జైలు కూడా వెళ్లి వచ్చినానని తెలిపి దానితో పాటుగా గత ఆరు నెలల క్రితం కోరుట్లలోని ఒక ఏరియాలో హెచ్ఎఫ్ డీలక్స్ అనే మోటార్ సైకిల్ కూడా దొంగతనం చేసి అదే బైక్ ఇన్ని రోజులు వాడుకొని మూడు రోజుల క్రితం కథలాపూర్ ఊరికి రాగా అట్టి బైక్ పాడైపోవడంతో అట్టి హెచ్ఎఫ్ డీలక్స్ బైక్ ను ఇక్కడే వరద కెనాల్ సమీపంలోని నిర్మానుష్య ప్రదేశంలో పడవేసినానని తెలుపి ఆ బైకు ఉంచిన ప్రదేశాన్ని పోలీసు వారికి చూప్పగా అదే దుంపేట గ్రామ శివారులోని వరద కెనాల్ సమీపంలో ఉండగా అట్టి బైక్ ను కూడా పంచనామా నిర్వహించి స్వాధీనపరచుకొని సీజ్ చేసినామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కథలాపూర్ ఎస్సై సిహెచ్ రవి కిరణ్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది అయినా ముత్తయ్య, అరుణ్, దినేష్ మరియు శ్రీకాంత్ లను కోరుట్ల సీఐ శ్రీ లక్ష్మీనారాయణ మరియు మెట్పల్లి డి.ఎస్.పి శ్రీ రాములు గారు అభినందించినారు.

## 30రోజుల్లో రీ-నీట్ నిర్వహణ ఓ సవాల్

**జీరో ట్రస్ట్ పాలసీతో ముందుకెళ్తున్న ఎన్టీఏ!**

**పేపర్ లీక్ ఎఫెక్ట్– జీరో ట్రస్ట్ పాలసీతో ఎన్టీఏ రీ–నీట్ కసరత్తు**

రీ–నీట్ పరీక్షకు నెల కంటే తక్కువ సమయం ఉన్న నేపథ్యంలో, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీూా) జీరో ట్రస్ట్ (ఎవరినీ నమ్మకూడదనే) విధానంతో ముందుకెళ్తోంది. పేపర్ లీక్ వివాదం తర్వాత తలెత్తిన అన్ని రకాల లోపాలను సరిదిద్దడానికి పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నాయి. ముఖ్యంగా నిఘాను పటిష్టం చేయడం, క్రమబద్ధంగా ఆడిట్ నిర్వహించడం, సోషల్ మీడియాను నిశితంగా పర్యవేక్షించడం లాంటి చర్యలు చేపడుతున్నట్లు ఎన్టీఏ వర్గాలు తెలిపాయి. జూన్ 21న రీ–నీట్ పరీక్షను నిర్వహించనున్నారు. ఇందుకు సుమారు 30 రోజుల వ్యవధి మాత్రమే ఉంది. అందువల్ల ఇంత తక్కువ సమయంలో మళ్లీ పరీక్ష నిర్వహించడం ఒక పెద్ద లాజిస్టికల్ సవాల్? అని

## పోతర్ల రాజేశ్వరి కి జన్మదిన శుభాకాంక్షలు మీ అన్న కర్నాటి మనోహర్



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు 31వ జన్మదిన జరుపుకుంటున్న నా చెల్లెలు నా సోదరి నా యొక్క బావమరిది మా మేనమామ పోతర్ల యాదయ్య గారి కుమారుడు శివకుమార్ వీరి ధర్మపత్ని రాజేశ్వరి గార్లకు అభినందనలు శుభాకాంక్షలు తెలియపరుస్తూ మీ అన్న కర్నాటి మనోహర్ మహేశ్వరం శివకుమార్ మా చెల్లెలు యొక్క 31 వ జన్మదినం సందర్భంగా అభినందనలు శు భాకాంక్షలు మరొక్కసారి తెలుపుతూ మీరు ఇద్దరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పిల్లాపాపలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ అలాగే మీ యొక్క తండ్రిగారు మా యొక్క మామగారు పోతర్ల యాదయ్య గారిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ మా మామగారికి ఎలాంటి లోటు లేకుండా చూసుకునే బాధ్యత నీది మరియు నా చెల్లెలు రాజేశ్వరి గార్లది ఉంటుందని చెప్పడానికి సంతోషిస్తున్నాను ఈ మాటలు ఎందుకు నేను చెపుతా ఉన్నాను అంటే మా యొక్క అత్తగారు మీ యొక్క తల్లిగారు వారు ఈ లోకంలో లేరు కాబట్టి మీరిద్దరూ మా మామను 24/7 సేవలు అందించి వారి యొక్క ఆరోగ్యాలను పదిల పరుస్తూ మీ మీ నాన్నగారు యాదయ్య ను మరియు స్వర్గీయ మీ అమ్మగారి యొక్క ఆశీర్వాదాలు పొందుతూ మరిన్ని పుట్టినరోజులు జరుపుకొని నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటూ మీ అన్న కర్నాటి మనోహర్ మహేశ్వరం

## మహేశ్వరం అభివృద్ధి పై సబితా ఇంద్రారెడ్డి చర్చకు సిద్ధమా కాకి ఈశ్వర్ ముదిరాజ్



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మే 22** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ సబితా ఇంద్ర రెడ్డి సిరిగిరి పురం గ్రామం లో రోడ్డు ప్రారంభోత్సవానికి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శించడం తప్పు అని ఆయన అన్నారు గత రెండు సంవత్సరాల నుండి మహేశ్వరం గ్రామంలో 2 కోట్ల 50 లక్షలు రూపాయలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సహకారంతో ఎస్ డి ఎఫ్, హెచ్ ఎం డి ఏ, ఇతర సంక్షేమ పథకాల ద్వారా అభివృద్ధి పనులు సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఐమాక్స్ లైట్లు, పాఠశాల ప్రహరీ గోడ, తదితర పనులు చేశామన్నారు. ఈ యొక్క పనులు సబిత ఇంద్రారెడ్డికి కనబడుటలేదని ఘాటుగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇవన్నీ పథకాలు ప్రజలకు నేరుగా అందుతున్నాయని ప్రజలు రైతులు యువకులు కాంగ్రెస్ పాలనలో సంతోషంగా ఉండటం వీరికి ఇష్టం లేక మొసలి కన్నీరు కారుస్తున్నారని వీరి మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని కాకి ఈశ్వర్ ముదిరాజ్ జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చకు సిద్ధం మా అని సవాలు విరిసిరారు సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం నియోజకవర్గంలో ఆమె కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై గెలిచి మూడుసార్లు మంత్రి పదవి అనుభవించి ఈరోజు బిఆర్ఎస్ పార్టీ లో చేరి మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ తరపున మరొక్కసారి కాంగ్రెస్ పాలను విమర్శించకూడదని హెచ్చరిస్తున్నాము.

## కేశంపేట మండలంలో సియంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన సర్పంచులు,బీఆర్ఎస్ నాయకులు

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మంజూరైన లబ్ధిదారులకు చెక్కులను లబ్దిదారులకు అందచేత**



**షాద్ నగర్ మహాన్ న్యూస్ మే 22 :** ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో కేశంపేట్ మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన కే. శ్రీశైలం,పుట్టోని గూడ గ్రామానికి చెందిన బి.నర్సింహులు, కొత్తపేట గ్రామానికి చెందిన ఎం.యాదగిరి,డి.రజిత,సంతాపూర్ గ్రామానికి చెందిన ఎన్ .మల్లేష్, కాకనూర్ గ్రామానికి చెందిన కే .శివశంకర్, ఎక్లాస్ ఖాన్ పేట గ్రామానికి చెందిన కే. దిపాల్, బైర్ఖాన్ పల్లి గ్రామానికి చెందిన సి.జంగయ్య మరియు ఎస్ .లక్ష్మి తదితరులకు మంజూరైన 2,86,500 విలువగల చెక్కులను కేశంపేట మండల సర్పంచులు మరియు బీఆర్ఎస్ నాయకులు లబ్ధిదారులకు వారి గ్రామంలో అందచేశారు.ఈ కార్యక్రమంలో పోమాల్ పల్లి సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి కాకనూర్ సర్పంచ్ బుడ్డోళ్ల రాజు భైఖాన్ పల్లి సర్పంచ్ భైకాని శమంతా యాదయ్య మాజీ సర్పంచ్ లు తాంద్ర విష్ణు వర్ధన్ రెడ్డి,శేఖర్ పంతులు,యారం శేఖర్ రెడ్డి, కాంలేకర్ నవీన్ కుమార్,యాదగిరి రావు ప్రభాకర్ రెడ్డి,గంగ్ర లక్ష్మమ్మా కృష్ణయ్య,జగన్ నాయక్, జరుపుల రాజు నాయక్ మాజీ ఎంపీటీసీ రమాదేవి కోటేశ్వర్ బీ=ూ నాయకులు యాదయ్య యాదవ్ తుకారాం నాయక్ శివ యాదవ్ జగన్ రెడ్డి కృష్ణ అశోక్ సిమల శ్రీనివాస్ సూరమోని శంకర్ మొటే పార్వతలు శ్రీశైలం ఆంజనేయులు అల్వల శేఖర్ మరియు ఆయా గ్రామాల బీ=ూ నాయకులు యువకులు పాల్గొన్నారు..

## పారేపల్లి ప్రసాద్ గౌడ్ ధర్మపత్ని సునీత గార్ల 30వ వార్షికోత్సవం శుభాకాంక్షలు మీ అన్న కర్నాటి



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు నా తమ్ముడు నాకు అత్యంత సన్నిహితుడు పాలమూరు ముద్దుబిడ్డ బీసీ బిడ్డ గీత బిడ్డ గౌడ బిడ్డ పారే పల్లి ప్రసాద్ గౌడ్ వీరి యొక్క ధర్మపత్ని సునీత గార్ల 30వ వార్షికోత్సవ సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలియపరుస్తూ మీ అన్న కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు ప్రసాద్ గౌడ్ మన అందరికి సుపరిచితులు ఎందుకనగా వారు మన ప్రాంతవాసి మన మండల వాసి బిసి బిడ్డ గౌడ బిడ్డ గౌరవనీయులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సహకార శాఖ మంత్రిగా రెవెన్యూ శాఖ మంత్రిగా హోం శాఖ మంత్రిగా పదవులు నిర్వహిస్తున్న సమయంలో అన్న గారి వద్ద వ్యక్తిగత కార్యదర్శిగా ఎన్నో సేవలు అందించి అందరి మన్ననలు పొందిన నా తమ్ముడు ప్రసాద్ గౌడ్ అని చెప్పడానికి సంతోషిస్తున్నాను మరియు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అభివృద్ధి ప్రదాత విశ్వనగర్ విజేత ముందుచూపుతో మనకు ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ కానీ ఔటర్ రింగ్ రోడ్డు గాని హార్డ్వేర్ పార్క్ గాని ఫ్యాబ్సిటీ లాంటి జాతీయ అంతర్జాతీయ బహుళ సంస్థలను మన ప్రాంతానికి మన మండలానికి మన మండల వాసి మన బీసీ బిడ్డ అన్న దేవేందర్ గౌడ్ గారి సహాయ సహకారాలతో చంద్రబాబు నాయుడు గారి దీవెనలతో ఆశీర్వాదాలతో ప్రస్తుతం మన మహేశ్వరం మండలం జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగినందుకు ఈ ఎదగడానికి కారణము మన దేవేందర్ గౌడ్ గారు అని చెప్పడానికి సగర్వంగా సంతోషిస్తున్నాను ఎందుకనగా అన్నగారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండవ ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నటువంటి మా బీసీ బిడ్డ మా గీత బిడ్డ మా గౌడ బిడ్డ అని చెప్పడానికి సంతోషిస్తున్నాను మరియు నేను కూడా అన్నగారి యొక్క ఆధ్వర్యంలో మహేశ్వరం మండలానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షునిగా సేవలు అందించినానని చెప్పడానికి సంతోషిస్తున్నాను మరియు అప్పుడు మహేశ్వరంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్గా తదుపరి రంగారెడ్డి జిల్లా విద్యా కమిటీ డైరెక్టర్గా నేను మన మండలానికి మండలంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అందరికీ కూడా 24/7 సేవలందించి అందరి మన్ననలు పొంది అందరి అభిమానిగా కర్నాటి మనోహర్ గా మరియు నేడు నా తమ్ముడు ప్రసాద్ గౌడ్ వారి ధర్మపత్ని సునీత గార్ల 30వ వార్షికోత్సవం సందర్భంగా మరొకసారి అభినందనలు శుభాకాంక్షలు తెలియపరుస్తూ మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ మీ అన్న కర్నాటి మనోహర్ మరియు ప్రసాద్ గౌడ్ నీవు మా ప్రాంతానికి ఒక 30 సంవత్సరముల నుండి అందరికీ సుపరిచితునిగా మహేశ్వరం మండలంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు అందరికీ కూడా ఆ జమానాలు సేవలందించి అందరి మన్ననలు పొందిన నీవు మరి అప్పుడు టీజీ కెపి , అంటే తెలుగు గ్రామీణ క్రాంతి పథకం ద్వారా బోరు మోటరులు సాంక్షన్ చేయించి మంజూరి ఇప్పించడంలో మీయొక్క కృషిని నా ప్రాంత ప్రజలు నా మండల ప్రజలు నా మండల గిరిజనులు నా మండల హరిజనులు నిన్ను కానీ నా అన్న దేవేందర్ గౌడ్ గారిని కానీ మరవరు మరువజాలరు మరువలేరు మీ అన్న కర్నాటి

## మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గారి పర్యటన వివరాలు



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక,** తేదీ 22/5/2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. రేపు మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గారు వడ్లు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను పరిశీలించనున్నారు. కొనుగోలు కేంద్రాల పరిశీలన 1) ఉదయం 9:00 గంటలకు నర్సాపూర్ + గ్రామం,మండలంలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తారు. 2) ఉదయం 9:30 గంటలకు రాంపూర్ గ్రామం నర్సాపూర్ + , మండలంలోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తారు. 3) ఉదయం 10:00 గంటలకు గుండంపెల్లి గ్రామం నర్సాపూర్ మండలంలోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తారు. 4) ఉదయం 10:40 గంటలకు దిలావర్ పూర్ గ్రామం,ఒ మండలంలోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తారు.

## జై భీమ్ జై భారత రాజ్యాంగం జై బీసీ ఎస్సీ ఎస్టీ (జేఏసీ) తెలంగాణ



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేది, 22/5/2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్, నిర్మల్ జిల్లా 27 రోజున ఎవరి కులం ఎంత వారికంత వాటా అనే అంశంపై భారీ బహిరంగ సభ చేపట్టబోతున్నాం కావున నిర్మల్ రూలర్ రానాపూర్ తండా డ్యాగ్గాపూర్ లో సర్పంచులను కలవడం జరిగింది సభకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ యాటకారి సాయిన్న గారు స్టేట్ మెంబర్ రామగిరి రవీందర్ మహారాజ్ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ న్యాయ సలహాదారుడు అడ్వకేట్ గంగాధర్ గారు జిల్లా ఉపాధ్యక్షులు కల్లూరు సుధాకర్ మహారాజ్ పాల్గొనడం జరిగింది

## అంతర్రాష్ట్ర నకిలీ పత్తి విత్తనాల రాకెట్ బట్టబయలు



**మహాన్ న్యూస్ ప్రతినిధి తేదీ 22-05-2026** సొతం ల్బ నగర్ , వ్యవసాయ శాఖ మరియు హయత్నగర్ పోలీస్ స్టేషన్ పోలీసులు కలిసి పెద్దాంబర్పేట్ సమీపంలో అంతర్రాష్ట్ర స్థాయి నకిలీ పత్తి విత్తనాల రాకెట్ను ఛేదించి, నిషేధిత నకిలీ బీ టీ -3 పత్తి విత్తనాల అక్రమ రవాణా మరియు విక్రయాల్లో పాల్గొన్న 4 మందిని అరెస్ట్ చేశారు. 600 కిలోల నకిలీ బీ టీ -3 పత్తి విత్తనాలు, 2 వాహనాలు మరియు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. రైతులు కేవలం అధీకృత డీలర్ల వద్ద నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని, నకిలీ విత్తనాల అమ్మకం లేదా రవాణాపై అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు.

## గాయపడ్డ మహిళకు బోర్డు చైర్మన్ బాలకోటయ్య ఆర్థిక సహాయం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ మహాన్ న్యూస్** ఇంచార్జ్ నందిగామ నియోజకవర్గం ఇటీవల కంచికచర్లలో సాంఘిక సంక్షేమ వసతి గృహం మైనర్ విద్యార్థి దాడి సంఘటనలో గాయపడి చికిత్స తర్వాత కోలుకున్న నల్లగట్ల రమాదేవి కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య ఆర్థిక సహాయం అందజేశారు. శుక్రవారం స్వయంగా కంచికచర్ల లోని రమాదేవి ఇంటికి వెళ్ళి రూ. 30 వేల రూపాయలు మానవతా దృక్పథంతో ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ యరమాల దాసు, తెలుగు దేశం పార్టీ నాయకులు నన్నపనేని సాంబశివరావు, చలవాది నాగేశ్వరరావు, ప్రింటింగ్ ప్రెస్ యజమాని దాసరి రాఘవేంద్రరావు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## హర్ష ఓల్డ్ ఏజ్ హోమ్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా గుర్రం గూడా లో నిర్వహణ



**గుర్రంగూడ, మే 22(మహాన్ న్యూస్ ):** మహేశ్వరం నియోజకవర్గంలోని గుర్రంగూడ ప్రధాన రహదారిలో, జిపిఆర్ కన్వెన్షన్ ఎదురుగా ఉన్న "హర్ష ఓల్డ్ ఏజ్ హోమ్" ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రాపరైటర్ వై మోహిని రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఓల్డ్ ఏజ్ హోమ్ లో సేవలందిస్తున్న సిబ్బందికి నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.వృద్ధులకు అవసరమైన సేవలు, సౌకర్యాలు అందించడంలో హర్ష ఓల్డ్ ఏజ్ హోమ్ ప్రత్యేక గుర్తింపు పొందిందని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రాపరైటర్ వై మోహిని రెడ్డి మాట్లాడుతూ.. ఇది తమ రెండవ బ్రాంచ్ అని, మొదటి బ్రాంచ్ సహారా రోడ్లోని విజయశ్రీ కాలనీలో విజయవంతంగా కొనసాగుతోందన్నారు. ఇప్పుడు గుర్రంగూడలో రెండవ బ్రాంచ్ను కూడా మంచి సేవా దృక్పథంతో నిర్వహిస్తున్నాం.తన భర్త వై శివారెడ్డి, బావ టీ కృష్ణారెడ్డి సహాయ సహకారాలతో ఈ సేవా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.వృద్ధులకు మెరుగైన వసతి, ఆహారం, వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా డాక్టర్ ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రెగ్యులర్ హెల్త్ చెకప్లు నిర్వహిస్తున్నాం. వృద్ధులు ఆనందంగా, ఆరోగ్యంగా ఉండటమే మా లక్ష్యం. అందరి ఆశీస్సులతో ఇంకా మంచి సేవలు అందిస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో సిస్టర్స్ అంజలి, వర్షిత, శ్రవంతి, సూపర్ వైజర్ సాయి,ఓల్డ్ ఏజ్ హోమ్ సిబ్బంది,స్థానిక ప్రజలు, కుటుంబ సభ్యులు పాల్గొని వార్షికోత్సవ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.

## ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవద్దు..!

**డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు భూమి కేటాయిస్తే.!**

**తామంతా రాజీనామాలకు కూడా సిద్ధపడతాం - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..!**



**షాద్ నగర్ మహాన్ న్యూస్ మే 22:** కొంగరకలాన్లో జరిగిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' రంగారెడ్డి జిల్లా స్థాయి సమావేశం వేదికగా సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వివాదం చర్చనీయాంశమైంది. కొత్తూరు మండలంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ భూమి కేటాయించొద్దు అని డిమాండ్ చేస్తూ కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి, సీనియర్ నేత, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో మండల సర్పంచులు 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' రంగారెడ్డి జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమక్షంలో స్థానిక ప్రజాప్రతినిధులు తమ నిరసనను గట్టిగా వినిపించారు. అధికారులు ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోకూడదని, ప్రజల అభీష్టమే పరమావధిగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.దీనికి మద్దతుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలెక్టర్తో మాట్లాడుతూ... ప్రజల ప్రయోజనాలను పణంగా పెట్టి డంపింగ్ యార్డ్ కోసం భూమి కేటాయిస్తే తామంతా రాజీనామాలకు కూడా సిద్ధపడతామని హెచ్చరించారు. సిద్ధాపూర్ పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్య రక్షణ దృష్ట్యా ఈ ప్రతిపాదనను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు...


## 23వ తేదీ శనివారం బిజెపి జెండా ఆవిష్కరణ గౌరవ అతిథి రావుల శేషగిరి మాజీ కార్పొరేటర్.

**మహాన్ న్యూస్ మే 22 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** గడపగడపకు బిజెపి రావుల శేషగిరి సంకల్ప యాత్ర 18వ రోజు సందర్భంగా 2026 సంవత్సరం 23వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు గాజుల రామారం డివిజన్లోని బాలాజీ లేఔట్ నుండి భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రారంభిస్తారు కావున పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మాజీ తాజా కార్పొరేటర్ రావుల శేషగిరి పిలుపునిచ్చారు.



## వేటూరి సుందర్ రామ్మూర్తి వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు స్వర్గీయ వేటూరి సుందర్ రామ్మూర్తి ప్రసిద్ధి సినీ గేయ రచయిత వేటూరిగా పిలువబడే వేటూరి సుందర్ రామ్మూర్తి గారి వర్ధంతి వీరి యొక్క జననము, 29,1,1936, ఆ రోజున జన్మించినాడు మరియు వీరి యొక్క మరణము, 22,5,2010, ప్రసిద్ధి తెలుగు సినీ గేయ రచయిత వేటూరి లైఫ్ గోపాలం ఆ తరువాత మల్లాది దైతా గోపాలం తరువాత మల్లాది వద్ద శిష్యరికం చేశాడు తొలినాళ్లలో పాత్రికేయునిగా పనిచేసిన వేటూరి కే విశ్వనాథం దర్శకత్వం వహించిన ఓ సీత కథ ద్వారా సినీ రంగ ప్రవేశం చేసినాడు ఆ తరువాత కొన్ని వేల పాటలు రాశాడు వేటూరి సుందర రామ్మూర్తి ఆరు నంది అవార్డులు తో పాటు మొత్తం 14 అవార్డులు ఒక జాతీయ పురస్కారం అందుకున్నాడు తెలుగు పాట కు శ్రీ శ్రీ తరువాత ఆ జాతీయ ఖ్యాతిని అర్పించి పెట్టిన వేటూరి వీరి జననము, 1936 జనవరి 29 పల్లి గ్రామం కృష్ణా జిల్లా వీరి యొక్క మరణం 22 5 2010 వయసు 74 సంవత్సరాలు వీరు హైదరాబాదులో మరణించినారు నివాస ప్రాంతం హైదరాబాదు తెలంగాణ రాష్ట్రం ఇతర పేర్లు వేటూరి వృత్తి సినీ గేయ రచయిత పాత్రికేయుడు పూర్వం మతం హిందూ బ్రాహ్మణ వీరి యొక్క భార్య సీతా మహాలక్ష్మి సంతానం ముగ్గురు కుమారులు జీవిత విశేషాలు వేటూరి సుందర్ రామ్మూర్తి 1936 జనవరి 29న కృష్ణాజిల్లా మోపిదేవి మండలం పెద్దపల్లి లో జన్మించినాడు మద్రాసు ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఇంటర్మీడియట్ బెజవాడలో డిగ్రీ చేసినాడు ఆంధ్రప్రభ పత్రికకు సంపాదకుడిగా పని చేసినాడు 1956 నుంచి పదహారేళ్ల పాటు పాత్రికేయునిగా వృత్తిలో ఉన్నాడు సినీ ప్రస్థానం కే విశ్వనాథ దర్శకత్వం వహించిన ఓ సీత ద్వారా సినీ రంగ ప్రవేశం చేసిన వేటూరి సంగీత అజ్ఞానాన్ని పదరచనలు స్పష్టంగా వంట పట్టించుకుని ఆ భాషలను సినిమా పాటకు ఓణీలుగా వేయించాడు సాంప్రదాయ కీర్తనలలో పల్లవిలను పురాణ సాహిత్యంలోకి పంక్తుల్ని గ్రహించి అందమైన పాటల్ని అలా ఒకగా రచించడంలో ఆయన అసాధ్యుడు వేటూరి అనగానే వెంటనే పూరించేది అడవి రాముడు శంకరాభరణం ఇంకా సిరిమువ్వ సాగర సంగమం సప్తపది సీతాకోకచిలుక ముద్దమందారం సితార అన్వేషణ స్వాతిముత్యం ఇలా ఎన్నో సినిమాలు ఈ సినిమాలలోని అందమైన అద్భుతమైన పాటలకు పిల్లనగ్రోవికి నిలువెల్లా గాయాలు అల్లన మ్రో వికీ తాకితే గేయాలు నువ్వు పట్టు చీర కడితే ఓ పుత్తడి బొమ్మ ఆకట్టుబడికి తరించెను పట్టుపురుగు జన్మ ఉద్యశతివములు వాయు వీణలు స్పందించిన నాడు వేనగానాలు కవులు కేరళలోని సరుడు మృదంగాలు ఇలాంటి అపురూప పదవియాలను ఆయన పాటల్లో అడుగడుగునా కనిపిస్తాయి వీరి యొక్క మరణం 75 సంవత్సరాల లో మరణించినాడు మరణ కారణం గుండెపోటు మరణించిన ప్రదేశం హైదరాబాద్ నేడు వీరి యొక్క వర్ధంతి సందర్భంగా మరొక్కసారి నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా, వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహంద




## కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

: దుబ్బాకలో ఘనంగా సంబరాలు



**మహాన్ న్యూస్,దుబ్బాక,మే 22:** తెలంగాణ రాష్ట్రంలోని 1 కోటి 11 లక్షల మంది కార్మికులకు కనీస వేతనం రూ.20,000గా నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఈ ప్రకటన చేయడంతో కార్మిక లోకంలో సంబరాలు అంబరాన్నంటాయి.సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ చిత్రపటాలకు పాలాభిషేకం ఈ శుభవార్తను పురస్కరించుకొని,దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక దుబ్బాక బస్టాండ్ ఆవరణలో ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చిత్రపటానికి,అలాగే ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు,కార్మికులు కలిసి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేద,కార్మిక వర్గాల పక్షానే ఉంటుందని రూ.20,000 కనీస వేతనం నిర్ణయించడం ద్వారా కోటి మందికి పైగా కార్మిక కుటుంబాల్లో ప్రభుత్వం వెలుగులు నింపిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చెర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ కొంగరి రవి చైర్మన్, అక్బర్‌పేట-భూంపల్లి మార్కెట్ కమిటీ బొమ్మర సంయుక్త శ్రీధర్ గుప్తా చైర్మన్,తొగుట మార్కెట్ కమిటీ చెర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), వీరితో పాటు దుబ్బాక కౌన్సిలర్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వివిధ కార్మిక అనుబంధ సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


## మహేశ్వరం అంగట్లో అక్రమ వసూళ్లు పట్టించుకోని అధికారులు



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నరసింహ గౌడ్ మహేశ్వరం మే 22** మహేశ్వరం మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం జరిగే వారసంతలో నిర్వాహకులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని రైతులు బాధపడుతున్నారు మండల కేంద్రానికి చుట్టుపక్కల ఉన్న గ్రామాల చిన్న రైతులు వారం సంతలో తాము పండించే కూరగాయలను అంగట్లో అమ్ముకోవడానికి వస్తున్నారు . వారి వద్ద నుండి తై బజార్ నిర్వాహకులు టమాట బాక్స్ కి 50 రూపాయలు సంచికి 50 రూపాయల నుండి 100 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. ఉదయం రైతుల దగ్గర వసూలు చేసి సాయంత్రం అంగట్లో అమ్ముకునే వారి దగ్గర కూడా 150 రూపాయలు వసూలు చేస్తుంటే అడిగే వారు లేరన్నారు ఇదేంటి అని రైతులు ప్రశ్నిస్తే మేము లక్షలు పెట్టి కొన్నాము ఇలాగే వసులు చేస్తామని బెదిరిస్తున్నారని రైతులు వాపోతున్నామని ఆవేదన చెందుతున్నమని చెప్పారు.ఈ విషయమై రెండు వారాల ముందు మహేశ్వరం గ్రామపంచాయతీ సెక్రటరీ గారి దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని రైతుల ఆవేదన చెందుతున్నారు ఎటువంటి వసతులు కల్పించకుండా సూచిక బోర్డు ఏర్పాటు చేయకుండా విధివిధానాల రూపొందించకుండా రైతుల పొట్ట కొడుతున్న దళారుల ఆగడాలను అడ్డుకోవాలని రైతులు కోరుతున్నారు

## భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు స్వర్గీయ భాగ్యారెడ్డి వర్మ గారి జయంతి వీరు దళిత వైతాళికుడు సంఘసంస్కర్త ఆది హిందూ మహాసభ స్థాపికుడు దళిత వైతాళికుడు గా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ వీరి యొక్క జననము, 22,5,1888, ఆ రోజున జన్మించినాడు మరియు వీరు మరణము, 18,2,1939, ఆరోజున మరణం సంఘసంస్కర్త ఆది ఆంధ్ర మహాసభ స్థాపికుడు 1906 నుండి 1933 మధ్య హైదరాబాద్ సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడు జగన్ మిత్ర మండలి మన్య సంఘం సంఘసంస్కరణాలు నాటకమండలి అహింస సమాజం లను స్థాపించి హైదరాబాద్ ప్రాంతంలో సంఘ సంస్కర్తలకై కృషి చేసినాడు వీరి జననం, 22,5,1888, మరణం, 18,2,1939, హైదరాబాదులో మరణించినాడు ఇది తెలంగాణ రాష్ట్రంలో ఉన్నది మరణానికి కారణం క్షయ వ్యాధి వృత్తి ఆదిఆంధ్ర సభ స్థాపికుడు సంఘసంస్కర్త వీరి తల్లితండ్రులు మాదరి వెంకటయ్య తండ్రి తల్లి రంగమాంబ ప్రారంభ జీవితం మాదరి వెంకటయ్య రంగమాంబ దంపతులకు మాల కులంలో, 1888, సంవత్సరం మే 22 తేదీన రెండవ సంతానంగా జన్మించినాడు భాగయ్య అతను తాత కాలంలో తన పేరును భాగ్యరెడ్డిగా మార్చుకున్నాడు 1888 నా నవంబర్ లో వారి కుటుంబ గురువు వారిని సందర్శించడానికి వచ్చి పిల్లవానికి భాగయ్యకు బదులు భాగ్యరెడ్డి అని నామకరణం చేసినాడు భాగ్యారెడ్డి తండ్రి చిన్నతనంలోనే చనిపోయినాడు తల్లి అయిదుగురు సంతానమును ఒక చిన్న కిరాణా కొట్టు నడుపుతూ పోషించినారు 18 ఏళ్ల వయసులో భాగ్యారెడ్డికి లక్ష్మీదేవితో వివాహం జరిగింది ఈయనకు ఒక శిక్షకుడు ఉండేవాడు కానీ సాంప్రదాయ క విద్య అభ్యాసించలేదు తెలుగు చదవడం రాయడం మాత్రం వచ్చేది గోవాకు చెందిన బారిష్టర్ దోస శాంటోస్ ఈయనకు ఆశ్రయము ఇచ్చి తిండి పెట్టి తన ఇంటి యొక్క మొత్తం యజమాన్యాన్ని ఆరుగురు సేవకుల ఆజమాయిషిని భాగ్యరెడ్డి చేతుల్లో పెట్టాడు ఈ విధంగా 1912 మే వరకు కొనసాగినాడు ఆ తరువాత విద్యుత్ శక్తి శాఖలో వైర్ మెన్ గా పనిచేశాడు ఆ తరువాత జీవన్ రక్ష మండల కి చెందిన లాల్జీ మేఘజీ రక్షణ మండల కి చెందిన లాల్జీ మేఘజి భాగ్యరెడ్డిని ప్రచారకుడిగా నియమించి నెలకు 60 రూపాయల జీతం తిరగడానికి మోటార్ సైకిల్ ఏర్పాటు చేసినాడు భాగ్యరెడ్డి 1906లో షెడ్యూల్ కులాలు బాలబాలికలకు విద్యను నేర్పడం కోసం హైదరాబాద్లోని ఈ సమయాబజార్లో జగన్ మిత్ర మండలి స్థాపించినాడు హరిజనులకు విద్యా అవశ్యకతను గుర్తించి 1910, సంవత్సరంలో జగన్ మిత్ర మండలి ఆధ్వర్యంలో మొదట ప్రాథమిక పాఠశాలను ప్రారంభించాడు భాగ్యరెడ్డి వర్మ అంటరాని తనం కులాల ఉద్ధరణకై 1911లో మన్య సంఘాన్ని ఏర్పాటు చేసినాడు అప్పటినుండి జగన్ మిత్ర మండలి యొక్క కార్యకలాపాలు మన్యం సంగం ద్వారా కొనసాగించాడు మన్య సంఘం అంటరాని కులాల ప్రజల్లో సాహిత్యం హరికథలు ఉపన్యాసాల ద్వారా చైతన్యం తీసుకురావడానికి ప్రయత్నించింది కొంతమంది ఉన్నత కుల హిందువులు కూడా భజన మండలి ప్రోత్సహించారు మన్య సంఘం ఆధ్వర్యంలో ఈ భజన మండల రీడింగ్ రూములు ఏర్పరిచి అందులో ఆంధ్ర పత్రిక దిగంబరము మొదలగు పత్రికలు అందుబాటులో ఉంచాడు ఈ సంస్థ బాల్య వివాహాలను నిర్మూలించడం దేవదాసి జోగిని వంటి దురాచారాలు నిర్మూలించడం కోసం పనిచేసింది ఈ సంస్థ కృషి వలన నిజాం దేవదాసి వ్యవస్థను నిర్మూలించాడు ఒక దశాబ్దం తరువాత 1921లో మాన్య సంఘం యొక్క పేరును మార్చి ఆది హిందు సోషల్ సర్వీసెస్ అని నామకరణం చేసినారు 1917 లో విజయవాడలో భాగ్యరెడ్డి వర్మ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఆంధ్ర పంచ మహాసభలో ఆదివాసి ఆంధ్ర మహా సభ గారు అనంతరం చెందింది అధ్యక్ష ప్రసంగం చేస్తూ భాగ్యరెడ్డి వర్మ ఏ హమారా పూరా ఆది హిందూ హై పంచములచే బంధం లేదని ఈ ప్రాంతానికి మొట్టమొదట నుంచి స్థానికులైన ప్రజలు పంచము లేక బట్టి ఇప్పటినుండి ఆది ఆంధ్రులు నే వ్యవహారం సరైనది అని తీర్మానించినారు 1917 నుండి 1938 వరకు ఆది ఆంధ్ర మహాసభలు ప్రతి సంవత్సరం జరుగుతాయి అంటరాని వారిని ఆది హిందూవులుగా పిలవాలని డిమాండ్ చేసినారు ఆ తరువాత ఆంధ్ర మహాసభల ప్రభంజనంలో 1931 జనాభా లెక్కలలో మాల మాదిగ షమర్ లాంటి వారికి నిజాం ప్రభుత్వం ఆది హిందూ హిందువులుగా పేర్కొన్నారు 1933 అయినవి వీటిలో దాదాపు 2600, మంది విద్యార్థులకు చదువు చెప్పేవారు మన స్మారకంగా 1943లో ఆయన కొడుకు మాదరి భాగ్య గీతం ప్రారంభించినా భాగ్యస్మారక బాలికల పాఠశాల ఆ తరువాత మనవడు గౌతం నడిపిస్తున్నాడు నేడు భాగ్యరెడ్డి వర్మ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి మనోహర్ మహేశ్వరం





## జవహర్ నగర్ డప్పింగ్ యార్డ్ సమస్యపై రాఖీ సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపిన వివిధ పార్టీల అగ్ర శ్రేణి నాయకులు.



**మహాన్ న్యూస్ మే 22 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** ఈరోజు జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై రాఖీ సంస్థతో వివిధ పార్టీల అగ్ర శ్రేణి ప్రజా ప్రతినిధులు, మల్కాజ్గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, మల్కాజ్గిరి ఎంపీ బిజెపి పార్టీ ఈటల రాజేందర్, మల్కాజ్గిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి శ్రీ రాగిడి లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మాజీ మేయర్ కావ్య తదితరులు మేడ్చల్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం డప్పింగ్ యార్డును సంప్రదించి డబ్బింగ్ యాడ్ నిర్వహిస్తున్న రాఖీ సంస్థ ప్రతినిధులతో చర్చలు జరపడం జరిగినది రోజువారిగా వచ్చే చెత్త ఎంత శుద్ధికరణ కోసం ఎలాంటి పద్ధతులు ఆలంబిస్తున్నారు. ప్రజలకు నష్టం జరగకుండా ఉండాలంటే ఏం చేయాలనే దానిమీద అధ్యయనం చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు జేఏసీ సభ్యులు అధికారులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సుందర్ లాల్ బహుగుణ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి కర్నాటి మనోహర్




**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు స్వర్గీయ సుందర్ లాల్ బహుగుణ గారి వర్ధంతి వీరు భారతీయ కార్యకర్త గాంధీయవాది ఉద్యమకారుడు పర్యావరణవేత్త అతను చిప్కో ఉద్యమకారుడు వీరి ఒక జననం, 9,1,1972, మరియు వీరి యొక్క మరణం, 21,5,2021, రోజున గాంధీయవాది ఉద్యమకారుడు పర్యావరణవేత్త అతను చిప్కో ఉద్యమానికి నాయకత్వం వహించినాడు చెట్టు పర్యావరణం మానవ సమాజం అంటూ అందరికీ అర్థమయ్యే రీతిలో చిప్కో ఉద్యమాన్ని చేపట్టాడు ఈ ఉద్యమ ఆలోచన అతని భార్య విమలా బహుగుణ గారికి వచ్చింది దీనిని అతను కార్యరూపం లో చేపట్టాడు హిమాలయాలలో అడవుల రక్షణ కోసం పోరాడారు మొదట 1970లో చిప్కో ఉద్యమంలో సభ్యుడిగా తరువాత 1980 నుండి 2004 ప్రారంభం వరకు పెప్సీ ఆనకట్ట వ్యతిరేక ఉద్యమానికి నాయకత్వం వహించాడు అతను భారత దేశ ప్రారంభ పర్యవేక్షణ వేత్తలలో ఒకడు ఆ తరువాత అతను చిప్కో ఉద్యమంలో సంబంధం ఉన్న ప్రజలతో కలిసి పెద్ద ఆయకట్టను వ్యతిరేకంగా పర్యావరణ సమస్యలపై ఉద్యమాలను చేపట్టడం ప్రారంభించారు వృక్షాల కోసం కాకుండా అంతరించి పోతున్న జంతు పక్షులను జాతుల పరిరక్షణ కోసం కూడా పరితపించాడాయన వ్యక్తిగత వివరాలు వీరి యొక్క జననము, 1,9,1927, మరోడా గ్రామం తెహరి గర్వాల్ ఉత్తరాఖండ్ రాష్ట్రం వీరి యొక్క మరణము, 21,5,2021, వయసు 94 సంవత్సరములు వృత్తి ఉద్యమకారుడు గాంధీయవాది పర్యావరణ పరిరక్షణ సంరక్షకుడు ప్రారంభ జాతీయత సుందర్ లాల్ బహుగుణ 1927 జనవరి 9న ఉత్తరాఖండ్ లో మరోడ గ్రామం తెహ్రి సమీపంలో ఉన్న మరోడ గ్రామంలో జన్మించినాడు కలకత్తాలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో అతను మాట్లాడుతూ తన పూర్వీకులు బందోపాధ్యాయులు అనే ఇంటి పేరును కలిగి ఉన్నారు అని సుమారు 800 సంవత్సరాల క్రితం బెంగళూరు నుండి టిహి రేకి వలస వచ్చారని తెలిపారు ప్రారంభంలో అతను అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడాడు తర్వాత 1965 నుండి 1970 వరకు తన మద్యపాన వ్యతిరేక ఉద్యమాన్ని గిరిజన మహిళలతో కలిసి చేపట్టాడు అతను తన పదమూడవ వయసులోనే అహింస సందేశాన్ని వ్యాప్తి చేసి జాతీయ వాది అయిన శ్రీ దేవ్ సుమన్ మార్గ ధర్మకత్వంలో సామాజిక కార్యకర్తలు ప్రారంభించాడు అతను భారత నియంతృత్వంలో నీ ఉత్తర ప్రదేశ్ భారతదేశం కాంగ్రెస్ పార్టీలో ఉన్నాడు బహుగుణ 1947 కి ముందు వలస రాజ్యాల పాలనకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాడు అతను తన జీవితం లో గాంధీయ సూత్రాలను అవలంబించాడు అతను వివాహ అనంతరం గ్రామీణ ప్రజల మధ్య నివసించాలని గ్రామంలో ఆశ్రమం ఏర్పాటు చేయాలని షరతులతో వివాహమును చేసుకున్నాడు గాంధీ స్ఫూర్తితో హిమాలయాల అడవులు కొండలగుండా 4700 కిలోమీటర్లు పైగా కాలినడకన ప్రయాణించి హిమాలయ తూర్పు భాగమైన పర్యావరణ వ్యవస్థ పై మేఘాభివృద్ధి ప్రాజెక్టులు చేసిన నష్టాన్ని తరువాత గ్రామాల్లో సామాజిక జీవితం క్షీణించడాన్ని గమనించి సుందర్ లాల్ పోతున్నావ్ బహుగుణ ఉద్యమ సంక్రమించడంతో 2021 మే అతను మరణించినాడు ఈరోజు వారి యొక్క వర్ధంతి సందర్భంగా వారికి మరొకసారి నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా, వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి మనోహర్ మహేశ్వరం

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551